



ఐటీ రంగం మొదలు హోటల్ మేనేజ్‌మెంట్ వరకూ ఉద్యోగవకాశాలున్నా, వైద్య విద్య పట్ల ప్రజల 'నాడి' చూస్తుంటే చాలా ఆకర్షణీయంగానే వుంది. ఈ సంవత్సరం మన రాష్ట్రంలో వైద్య విద్యార్థులకు కేటాయించిన సీట్లు 3,900. కానీ వైద్య విద్యనభ్యసించాలనే అభిలాషతో 91,223 మంది విద్యార్థులు ఎమ్‌సెట్ పరీక్ష రాశారు. దీన్నిబట్టే అర్థమౌతోంది కదూ డాక్టర్లు కావాలని ఎంతమంది ఆకాంక్షిస్తున్నారో.. అందుకనే చైనా, కిర్గిజిస్థాన్ వంటి దేశాల్లోని యూనివర్సిటీల్లో వైద్యవిద్య చదవడానికి భారతీయ విద్యార్థులు ఉత్సాహం చూపుతున్నారు.



# ఇంటికో డాక్టర్

ఇక్కడికంటే చైనాలో తక్కువ ఖర్చుతో వైద్య విద్యనభ్యసించే అవకాశాలున్నాయని చెబుతున్నారు భారతదేశం నుండి వెళ్లిన వైద్య విద్యార్థులు. మన మెడికల్ కాలేజీల్లోని సదుపాయాలకూ, విదేశాల్లోని ప్రమాణాలకూ ఏ మాత్రం పోలిక లేదని కూడా వారంటున్నారు.

అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం డాక్టర్: పేషెంట్ నిష్పత్తి 1:250 వుండాల్సి వుండగా, ఆ నిష్పత్తి మనదేశంలో 1: 3500గా వుంది. ఇటువంటి పరిస్థితుల్లో, మధ్యతరగతివారికి అందుబాటులో వుండి, వారు ఆర్థికంగా భరించగలిగిన స్థాయిలో గల చైనా, ఉక్రెయిన్, బెలారస్, కిర్గిజిస్థాన్ వంటి దేశాల్లో అంతర్జాతీయ ప్రమాణాలుగల వైద్య విద్యను, మెడిసిన్ చదవాలని అహర్నిశలూ ఆ అవకాశం కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులకు కల్పించాల్సిన అవసరం వుంది.


## విదేశీ వైద్యవిద్యకు ఎంసిఐ రూపొందించిన నియమావళిది:

ఇతర దేశాల్లో యం.బి.బి.యస్ చేయదలచిన భారత విద్యార్థులు ఈ కింద తెలుపబడిన విధివిధానాల్ని తప్పక కలిగి వుండాలి.

- దరఖాస్తు చేసుకుంటున్న సంవత్సరంలో డిసెంబర్ 31నాటికి 17ఏళ్ల వయస్సు నిండి వుండాలి.
- 10 ప్లస్ 2 పరీక్షలుగానీ, వాటి సరిసమానస్థాయి పరీక్షలు గానీ పాసైవుండాలి.
- గ్రూప్ సబ్జెక్ట్స్‌గా బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ(బైపిసి) చదివి వుండాలి.
- ఇంగ్లీష్ ఒక బోధనాంశంగా చదివి వుండాలి.
- బైపిసి గ్రూప్‌లో సగటున 50శాతం మార్కులు వచ్చి వుండాలి(బిసి, యస్‌సి, యస్‌టి వారికి 40శాతం మాత్రమే)

మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎమ్‌సిఐ) లైసెన్స్ యిచ్చేందుకు ఏర్పడిన నియమావళి:

- విదేశీ విశ్వవిద్యాలయానికి వైద్యవిద్యకు విద్యార్థి బయలుదేరే ముందు, ఎమ్‌సిఐ నిర్దేశించిన ఒక దరఖాస్తు ఫారాన్ని పూర్తిచేసి పంపాలి. విద్యార్థి చదవాలనుకుంటున్న యూనివర్సిటీ పేరు ఉదహరించాలి. తన విద్యాసంబంధ ధృవపత్రాన్నీ జమ చేసా&తరు. విదేశీ మెడికల్ డిగ్రీ చదివేందుకు, ఎమ్‌సిఐ ప్రమేయంతో 'నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్' ఆ టెస్ట్ నిర్వహిస్తారు. ఎలిజిబిలిటీ సర్టిఫికెట్ పొందిన విద్యార్థులనే స్క్రీనింగ్ టెస్ట్‌కు అనుమతిస్తారు.
- స్క్రీనింగ్ టెస్ట్‌లో పాసైన తర్వాత, విద్యార్థికి ప్రొవిజనల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ఎమ్‌సిఐ ప్రదానం చేస్తుంది. స్క్రీనింగ్ టెస్ట్ పాసవడం వల్ల, విద్యార్థి ఫారెన్ మెడికల్ డిగ్రీ, ఇండియాలో గల ఎంబిబియస్‌తో సరిసమానమవుతుంది. ఇకపై విద్యార్థి విదేశీ వైద్యపట్టా, భారతదేశ ఎంబిబియస్ డిగ్రీతో తులతూగుతుంది.
- స్క్రీనింగ్ టెస్ట్ పూర్తి చేసుకున్న భారతీయ విద్యార్థులు, ఇండియాలో ఎంబిబిఎస్ చేసి విద్యార్థుల్లాగానే ఎమ్‌సిఐ నిర్ణయించిన నిబంధనల్నీ, పద్ధతుల్నీ పాటించవలసి వుంటుంది. ఒక ఏడాది హౌస్‌సర్జన్ పూర్తి చేయాలి. తర్వాతే వారికి శాశ్వత రిజిస్ట్రేషన్ యిస్తారు. అప్పుడే వారు డాక్టర్లుగా భారతదేశంలో తమ ప్రాక్టీస్ నిర్వహించడానికి అర్హులు.



### అందుబాటులో వైద్య విద్య

వి. రాజారామ్

ప్రతి మధ్యతరగతి కుటుంబం నుండీ ఒక డాక్టర్ తయారుకావొచ్చంటారు 'మెడికో అబ్రాడ్' సంస్థ అధినేత వి. రాజారామ్. విదేశాల్లోని వైద్యవిద్య గురించి ఆయన మాటల్లో...విదేశాల్లో మెడిసిన్ తమ ఆర్థిక స్థాయికి చేరువలో వుండడంతో, మధ్యస్థ ఆదాయవర్గాలవారికి అది అందుబాటులోకి వచ్చిందనీ, విదేశీ వైద్యవిద్య అనగానే భరించలేని ఖర్చుతో కూడుకున్నదనే అపోహల్ని తోసిపుచ్చుతూ, మెడిసిన్ కోర్సు వివరాలు పేర్కొన్నారు.

గమనిక: ఇంకా వివరాలు కావాల్సినవారు మెడికో అబ్రాడ్ సంస్థవారి కార్పొరేట్ ఆఫీసు నెం. 8, ఫస్ట్ ఫ్లోర్, ఎలిఫెంట్ హౌస్, అమీర్‌పేట క్రాస్‌రోడ్స్, హైదరాబాద్. ఫోన్లు: 93910 15407, 94416 73620, 93901 48346 లో సంప్రదించవచ్చు.

## ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ కిర్గిజిస్థాన్

5ఏళ్ల మెడిసిన్ కోర్సుకు రూ 6.5 లక్షల నుండి రూ.7.0 లక్షలు ఖర్చు కాగా, అసాధారణ స్థాయిలోగల జియాముసి యూనివర్సిటీ ఆఫ్ చైనాలో 5 ఏళ్ల కోర్సుకూ రూ.7 లక్షల నుండి రూ.7.50 లక్షలు ఖర్చవుతోందనీ, ప్రపంచస్థాయి కీర్తివహించిన ఒడెస్సా స్టేట్ మెడికల్ యూనివర్సిటీ ఆఫ్ ఉక్రెయిన్‌లో 6ఏళ్ల మెడికల్‌కోర్సుకూ రూ. 12లక్షలు ఖర్చవుతుంది. ఈ వైద్య విశ్వవిద్యాలయాలన్నీ ప్రభుత్వపరమైనవి. ఇంగ్లీష్ మీడియంలో బోధన వుంటుంది.

## అర్హతలు

అర్హతలనుబట్టి విద్యార్థుల్ని ఎంపిక చేయడం, విశ్వవిద్యాలయంలో అడ్మిషన్లు ఖరారు చేయడం, ప్రయాణ సరంజామాలూ, డాక్యుమెంటేషన్లూ, వీసా స్టాంపింగ్‌వంటివీ, ఎయిర్‌పోర్ట్ నుండి విద్యార్థుల్ని గమ్యానికి తరలించడం, హాస్టల్స్‌లో ప్రవేశం కల్పించడం, విశ్వవిద్యాలయంలో చేర్చుతారు. ఇలాంటి సేవల మూలంగా ప్రతిష్టాత్మకమైన ఐఎస్ఒ 9001: 2000 సర్టిఫికెట్ సాధించింది.

## 2002 యం.సి.ఐ చట్టసవరణ

మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎం.సి.ఐ) చట్టం 1956కు సవరణ చేపట్టి, భారత పార్లమెంట్ ఆమోదంతో విదేశీ వైద్య డిగ్రీల గుర్తింపుపట్ల ఒక నూతన నియమావళినీ, విధి విధానాలను 2002, మార్చి 15 నుండి అమల్లోనికి వచ్చింది. ఈ విషయాలపై అధికారికంగా భారత ప్రభుత్వ ఎక్స్‌ట్రార్డినరీ గెజిట్ ఆఫ్ ఇండియాలో పొందుపరచిన నోటిఫికేషన్లలో సమగ్ర వివరణ అందుబాటులో వుంది. గెజిట్‌లో నిర్దేశించిన వివరాల ప్రకారం విద్యార్థి విదేశాల్లో చదివే విద్యాసంస్థ పేరూ, డిగ్రీ పేరూ ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రచురించిన వరల్డ్ డైరక్టరీ ఆఫ్ మెడికల్ స్కూల్స్ అనే గ్రంథంలో ఉదహరించబడి వుండాలి. విదేశీ వైద్య డిగ్రీ గుర్తింపుపట్ల అంతకు పూర్వం పాటిస్తున్న విధివిధానాలను రద్దు చేస్తూ, గెజిట్‌లో రూపొందించిన నియమావళి ప్రకారం, ప్రతి భారతీయ విద్యార్థి విదేశీ వైద్య డిగ్రీని పొందిన పిదప, యం.సి.ఐ సూచించిన స్క్రీనింగ్ టెస్ట్ పాసయితేనే భారతీయ డాక్టర్‌గా గుర్తింపు లభిస్తుంది.